1. విద్యనొసగును వినయంబు, వినయమువలన పాత్రతా

   పాత్రత వలన ధనము, ధనము వలన ధర్మంబు

   దాని వలన ఇహికామిష్కమ్ము, ఇహికామిష్కంబుల నరయు జనుడు,

   ఇహికామిష్కంబుల నరయు జనుడు.

2. మన భారతీయ సంస్కృతిని పురస్కరించుకొని మాతృ దేవో భవ, పితృ దేవో భవ, మాతా-పితరులు ప్రత్యక్ష దైవములుగా మనము విశ్వసించి, ఈ యొక్క దేహమును అందించి, మనకు ఆహార-విహారములకు అనుకూలము సలిపి మన జీవితము యొక్క ఆదర్శాన్ని వారు అనేక రకములుగా మనకు తోడ్పడినందుకు వారికి ప్రథమ కర్తవ్యాన్ని మన యొక్క కృతజ్ఞతను మనము తెలుపుకొనేటువంటి ప్రయత్నము మొట్టమొదట మన యొక్క కార్యాన్ని ప్రారంభించాలి.

   మన దేహము, మన రక్తము, మన జీవితము, మన యొక్క యావత్ దేహ తత్వమునంతయు కూడను తల్లితండ్రుల యొక్క అనుగ్రహముతో అందించినటువంటి స్వరూపమే. ఇట్టి పవిత్రమైనటువంటి దేహమును అందించినటువంటి మాతా, పితృలనే సంతృప్తి పరచలేనటువంటి సమయములో ఇంక దేశ క్షేమాన్ని కానీ, సమాజ క్షేమాన్ని కానీ, దేశ రక్షణ కానీ మీరు ఏరీతిగా చేపట్టగలరో మీరు యోచించుకోవచ్చు.

   ఒక్క ఇంటిలో పుట్టినటువంటి యొక్క తల్లి తండ్రులనే మనము సరియైనటువంటి సంతృప్తికే గురికానికుండా చేసినప్పుడు, మన యొక్క దేశమనే విశాలమైనటువంటి ఈ యొక్క రాజ్యాన్ని, ఈ యొక్క విశ్వాన్ని మనము ఏరీతిగా

ఆనందపెట్టడానికి పూనుకొనగలమో. అందులో మనకు ఏమాత్రము కూడను అర్హత ఉండదు.

కనుక ఈ బాలవికాస్ విద్యార్థి-విద్యార్థినిలు అందరు కూడను తమ తమ ఇంటియందు, తమ తమ తల్లి తండ్రులకు, అన్నా-చెల్లెలకు, అక్క-తమ్ముళ్లకు సరియైనటువంటి గౌరవ మర్యాదలు అందించి, అందుకొనేటువంటి పరిస్థితిలో మనము ప్రారంభించాలి.

తదుపరి మన మన, చిన్న ప్రక్కల ఇళ్ళ వాళ్ళను కూడను గౌరవించటానికి మరి రెండో step మనము ప్రారంభించాలి, ఎవరు మన ఇంటికి వస్తున్నారో అప్పుడు ఆ బయటవారిని కూడను వారికి తగినటువంటి గౌరవాన్ని అందించటానికి, పూనుకోవాలి, తదుపరి క్రమక్రమేనా ఆ గ్రామమునకు తగినటువంటి రక్షణ, ఆదర్శాన్ని అందించి, తదుపరి జిల్లా స్థాయిలో పోయి, తదుపరి రాష్ట్రస్థాయిలో మనము పోవటానికి సరియైన అధికారము ఉంటాది.

3. మీరు భవిష్యత్తులో కూడను తల్లి, తండ్రి యొక్క స్వరూపాలు ధరించేటువంటి వ్యక్తులు కనుక, ఈనాడు మీరు మీ తల్లితండ్రులను, గౌరవించి, ప్రేమించి వారి ఆజ్ఞను శిరసావహించినప్పుడు మీ బిడ్డలు కూడను మిమ్ముల‌ను గౌరవించి, మిమ్ములను సరియైన విధముగా ప్రేమించి, సమాజములో మీ యొక్క గౌరవాన్ని నిలబెట్టుకోటానికి పూనుకుంటారు.

ఎట్టి విత్తనము నాటుదుమో అట్టి వృక్షమే లభించునని, ఎట్టి తిండి తినుమో అట్టి త్రేపే లభించునని భారతీయులకు చక్కగా అనుభవరూపకమైన విషయము. కనుక మీ యొక్క జీవితము కేవలము ఒక విత్తనమువంటిది. ఈ విత్తమును వృక్షముగా మార్చుకొని, ఈ వృక్షమునందు ఆనందమనేటువంటి ఫలములు మనం

భుజించటానికి తగిన ప్రయత్నము సలపాలి. ఈ మొక్క కొంచెం సోత్తపోయెన, వృక్షమంతా సొట్టపోతుంది.

కనుక ఈ జీవితము యొక్క వ్యవధిని పవిత్రముగా గావించుకొని, పవిత్రమైన విద్యలు మీరు నేర్చుకొని, మన పవిత్ర భారత దేశము యొక్క సంస్కృతిని పురస్కరించుకొని భగవద్గీత, రామాయణము, ఇతిహాసము, కొన్ని వేదము ఇలాంటి వాటిల్లో మీరు తర్ఫీదు పొంది, Bible, Quran యొక్క తత్త్వాన్ని గుర్తించడం కూడను అత్యవసరమని వాటి పట్ల మీరు శ్రద్ధ వహించాలి.

ఆధ్యాత్మిక సంపత్తికి ఆలవాలమైనటువంటి మన భారత దేశమునందు నేడు అన్యాయ, అధర్మ, అక్రమనేటువంటి పైశాచిక ప్రవుత్తులు విజ్రుమ్భించి ప్రళయ తాండవం సలుపుతున్న ఈ సమయమునందు, ఈ యొక్క బాలవికాస్ యొక్క బాల, బాలికలంతా కూడను శాంతి, సత్య, ధర్మ అనేటువంటి యొక్క వర్షమును కురిపించి తద్వారా ఈ యొక్క దేశ కళ్యాణమునకు మీరు పాటుపడతారని కూడను ఆశిస్తున్నాను.

4. ఇక్కడ మనము బాలవికాస్ అధ్యాపకులకు, విద్యార్థులకు ఉన్నటువంటి సన్నిహిత సంబంధము, ఇంద్రియ నిగ్రహ ప్రబోధ ప్రధానమైనటువంటి లక్ష్యము. అధ్యాపకులు సూత్రధారులు కావాలి, విద్యార్ధులు పాత్రధారులు కావాలి. అధ్యాపకులంతా కూడను కేవలం alarm time piece లా తయారైపోవాలి. అజ్ఞానమనేటువంటి నిద్ర లోపల మైమరచినటువంటి విద్యార్ధులకు ప్రజ్ఞానమనేటువంటిది ప్రబోధించి, ***"ఉత్తిష్ఠత జాగ్రత ప్రాప్య వరన్నిబోధత"*** అనేటువంటి ఈ యొక్క ప్రయత్నములోపల వారు సంసిద్ధులుగా ఉంటుండాలి.

ఈ అజ్ఞానమనేటువంటిది అహంకారమును బల పరుస్తుంది. ఈ యొక్క అహంకారమనేటువంటిది మహా పాపమైనటువంటిది. ***"Death is sweeter than blindness of ignorance"*** అని. గురువు వచ్చెన అజ్ఞానముండదు, అజ్ఞానముండినా గురువు చిక్కడు. అహంకారము ఉండినంత వరకు కూడను సద్గురువు ప్రాప్తించడము అది సాధ్యము కాదు. కానీ దురదృష్టవశాత్తు ఈనాడు లోకములో లోభియైన గురువులు, సోమరియైన శిష్యులు తయారవుతున్నారు.

కనుక ఈనాడు చురుకైన బుద్ధి కలిగినటువంటి విద్యార్థులు, గుణము కలిగినటువంటి విద్యార్థులు, త్యాగపరులైన గురువులు అత్యవసరం. అన్ని పదార్థములు ఇచ్చుట గొప్ప కాదు. తనను తాను ఇచ్చుకొనుటయే గొప్ప. గురువులకు శిష్యులకు ఈ విధమైన సన్నిహిత సంబంధబాంధవ్యము ఏర్పడినప్పుడే ఈ విద్య కూడను ఆత్మ విద్యగా ఏర్పడుతుంది.

5. మన బాలవికాస్ లో ప్రారంభించినటువంటి క్రమశిక్షణలు ఏవి సరియైన మార్గములో పిల్లలు అధికంగా ప్రేమిస్తున్నారు. ఎట్టి మార్గములో పిల్లలు సరియైన హృదయముతో అందుకొంటున్నారు అనేటువంటి విషయాల్ని చిన్న చిన్న groups గా ఉన్నప్పుడు వారిని ప్రశ్నిస్తేనే తెలుస్తుంది కాని ఇంత పెద్ద groupలో, ఏ పిల్లలకు, ఏ విధమైనటువంటి మార్గములో అనానుకూలత ఉంటాదో, లేక అసంతృప్తిగా ఉంటాదో తెలుసుకోవటం చాలా కష్టం కనుక, అప్పుడప్పుడు ఒక్కొక్క యూనిట్ లోపల ఉన్న పిల్లలందరినీ చేర్చి వారికి ఏది ప్రీతికరంగా ఉంటాది, ఏది అయిష్టముగా ఉంటాది అని వారి ఇష్టాన్ని కూడను గుర్తించడానికి అధ్యాపకులు ప్రయత్నించాలి.

అధ్యాపకులకు ప్రధానంగా నేను తెలుపునటువంటి విషయము ఒకటి మీరు గుర్తుంచుకోవాలి. ఏ పిల్లలకైనా కాని, ఏ మత సంబంధమైన విషయములను కూడను విరుద్ధమైన రీతిగా మాత్రం బోధించుటకు పూనుకోకూడదు. ఏ మతమును కూడను మనము ద్వేషించ కూడదు. సర్వ మతములు కూడను ఒక సర్వేశ్వరుని యొక్క సన్నిధిని బోధించేటువంటివే.

కనుక మనము ఇది గొప్పది, ఇది చిన్నది అని ఇతర మతములను మాత్రము వ్యత్యాసరూపకముగా భావించుకోకుండా, "సర్వమత సమత్వమే, సాయి సంస్థ యొక్క తత్వమని మీరు గుర్తించాలి.

There is only one religion, the religion of Love;

There is only one caste, the caste of Humanity;

There is only one language, the language of the Heart;

There is only one God, He is Omnipresent.

దీనినే గుర్తు పెట్టుకొని ప్రేమ పూర్వకముగా, సర్వులను మనము సోదర భావముతో చూసుకొని అందరితో కూడి christians రానీ, mohammadans రానీ, పార్శి వాళ్ళు రానీ, Jains రానీ, ఇంకా ఇంకా అనేకరకముల్లైనటువంటి మన భారత దేశములో పవిత్రమైనటువంటి ఉద్యానవనంగా చేరినటువంటిది మన మతముల యొక్క సమూహము.

కనుక భారత దేశమే ఒక నందనవనము, ఈ నందనవనము లోపల వివిధముల్లైనటువంటి పుష్పములే వివిధముల్లైనటువంటి మతములు. అన్ని రకముల్లైనటువంటి పుష్పములు చేరినటువంటి ఈ నందనవనములో ఆనందమనేటువంటి దానిని అందుకోవటానికి ప్రయత్నించాలి.

6. ఈనాడు సత్యసాయి బాలవికాస్ గురువులు ఇంచు మించు ఐదు వేల మంది ఉండినప్పటికినీ, ఒక్కొక్క అధ్యాపకుడు నూరు మంది విద్యార్థులను చక్కదిద్దిన దేశము ఎంతో బాగుపడటానికి అవకాశం ఏర్పడుతుంది. ఈనాడు బాలవికాస్ అధ్యాపకులు, గురువులు ఇదు వేల మంది ఉండినప్పటికిని మనము ఈ నాలుగు సంవత్సరముల నుండి సాధించినటువంటి ఫలితములేమిటి అని ఒక్క పర్యాయం మనం సింహావ లోకం సలపాలి. మనము చేసే ప్రతి పని కూడను పరిశీలిస్తూ రావాలి క్షణక్షణము కూడను. ఏ గురువుయందు సాత్వికమైన భావములుండునో ఆ యొక్క గురువు దగ్గర అధ్యయనం చేసేటువంటి విద్యార్థులు కూడను అట్టి సాత్విక భావాలు అభివృద్ధి అవుతుంటాయి. కనుక విద్యార్థులయందు పవిత్రమైన భావములు చేరుటకు మొట్టమొదట అధ్యాపకులలో పవిత్రమైన గుణములను పెంపొందింప చేసుకోవాలి.

మొట్టమొదట అధ్యాపకుల యందు ద్వేషము, అసూయా, ఇంకేవిధమైన సంకుచిత భావములను ఏ మాత్రము కూడను చేర్చుకొనక ఉండుటకు చూచుకోవాలి.

ముఖ్యముగా అధ్యాపకులయందు ఈ రాజకీయ తత్వమనే చీడ పురుగులను ఏ మాత్రము ప్రవేశించకుండా ప్రయత్నించుకోవాలి. ఈ అధ్యాపకులలో కొన్ని, కొన్ని parties గా, గుంపులుగా తయారు కాకూడదు. కొంత మంది అధ్యాపకుల పేరు ప్రతిష్టలు అభివృద్ధి గాంచుచుంటే, మరి కొంతమంది అధ్యాపకులు వారిపైన అసూయా భావాన్ని పెంపొందింప చేసుకుంటుంటారు. అధ్యాపకులందరు కూడను సోదర, సోదరీమణుల వలే భావిస్తూ, దివ్యత్వమనే ఆత్మతత్వమనే బిడ్డలుగా విశ్వసిస్తూ ఏకాత్మ భావాన్ని అభివృద్ధి పరచుకోవాలి.

మానవత్వములో అంతో-ఇంతో, అప్పుడే-ఇప్పుడే కొన్ని కొన్ని భావాలు-విరుద్ధమైన భావాలు మానవునియందు చెలరేగ వచ్చును. కాని, మీరు ప్రవేశించేది సత్యసాయి బాలవికాస్ గురువులుగా ప్రవేశించారు. ఇతర గురువులయందు ఏ విధమైనటువంటి దోషములు ప్రవేశించినప్పటికిని కొంత ప్రమాదము ఏర్పడదు. కానీ సత్యసాయి బాలవికాస్ గురువులయందు కొన్ని విధములైనటువంటి దుర్గుణములు ప్రవేశిస్తే అన్ని విధములైనటువంటి యొక్క అవాంతరములకు కూడను అవి అడ్డుతగులుతుంటాయి.

7. అధ్యాపకులు అనగా కేవలము దేశమునకు ఆదర్శవంతమైనటువంటి జ్యోతులని కూడను మనం విశ్వసించాలి. ఒక విద్యార్థి చెడితే కేవలం తానూ మాత్రమె చెడగలడు. ఒక అధ్యాపకుడు చెడితే అనేక నూర్ల మంది కూడను చెడటానికి అవకాశం ఉంటుంటాది. అధ్యాపకులు గైడ్ పోస్ట్ వంటి వాళ్ళుగా నిలచాలి. ఈ విధమైనటువంటి యొక్క విద్యార్థులకు సరియైనటువంటి ఆదర్శమును నిరూపించటములో తాను నిశ్చలమనసుడై ఉండాలి.

   గైడ్ పోస్ట్ అటూ-ఇటూ, ఇటూ అటూ, తిరుగుతూ గైడ్ పోస్ట్ చేస్తే అది పూర్తి తప్పు దారిని పట్టిస్తుంది. గైడ్ పోస్ట్ స్థిరముగా నిలచుకొని దాని మార్గము యొక్క దృష్టిని కూడను దృక్పధానిని చక్కగా ఇతరులకు అందించడానికి ప్రయత్నించినట్లుగా మానవులైన మనము, అధ్యాపకులు అయినటువంటి మనం ఒక నిశ్చలమైన భావము, నిస్వార్థమైన హృదయము, ఒక సంకుచితమైనటువంటి యొక్క దురుద్దేశమును దూరము చేసుకొనేటువంటి యొక్క ప్రేమ తత్వాన్ని కూడను మనము పెంచుకోవాలి. తమ యొక్క భక్తి-ప్రపత్తులను కూడను అభివృద్ధి గావించుకోవాలి.